సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం । 10 । ఏప్రిల్ । 2024




నోటా.. తూటా

ఈవీఎంల్లో 2013 నుంచి ఎన్నికల సంఘం నోటాను అమలులోకి తేగా 2014, 2019 ఎన్నికల్లో విస్తృతంగా వినియోగించుకున్నారు. 8లో



రూ.6.21 లక్షలు సీజ్

ఏలూరు జిల్లా చెక్‌పోస్టుల వద్ద మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో రూ.6.21 లక్షల నగదు పట్టుబడ్డారు. అధికారులు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. 8లో



న్యూస్‌రీల్

అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



పెంటపాడులో పుంతలో ముసలమ్మ తల్లిని దర్శించి పూజలు చేస్తున్న కొట్టు సత్యనారాయణ, తదితరులు

పెంటపాడు: నియోజకవర్గ ప్రజలకు అమ్మవార్ల చల్లని దీవెనలు ఉండాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలోనిపలు అమ్మవార్ల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెంటపాడు గ్రామ దేవత పుంతలోముసలమ్మ అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. జమ్మిశెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మట్లాడుతూ నూతన సంవత్సరం ఆశీర్వాదాలు భక్తులకు మెండుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, దేవాబత్తుల నాగమణి, ఏఎంసీ డైరెక్టర్లు సలుమూరి ప్రకాష్, కర్రి వరహాలరెడ్డి, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉగాది ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారిని ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ వీధులలో ఊరేగించారు. సాయంత్రం అమ్మవారికి కుంభ నివేదన చేశారు. పెంటపాడుతో పాటు పలు గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు.

మావుళ్లమ్మ ఆలయానికి రూ.7.40 లక్షల విగ్రహం



ఆలయానికి రూ. 7.40 లక్షల పంచలోహ విగ్రహం అందజేస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్) : భీమవరం మావుళ్లమ్మ ఆలయానికి రూ.7.40 లక్షల పంచలోహ విగ్రహాన్ని దాతలు మంగళవారం అందజేశారు. భీమవరానికి చెందిన హారిక పూజ సామాగ్రి యజమాని ఆర్.ఉదయ సూర్య భాను ప్రకాష్, పద్మ దంపతులు అమ్మవారి 280 కేజీల పంచలోహ విగ్రహాన్ని రూపొందించి, అమ్మవారికి అందచేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ దాతలచే పూజలు నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామి



పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా స్వామివారిని పండ్లతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మంగళవారం భక్తులకు ఆలయంలో ఉగాది పచ్చడి వితరణ చేశారు. రాత్రి ఆలయ ప్రాకార మండపంలో ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో పంచాగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈవో యాళ్ల సూర్యనారాయణ, ట్రస్టీ సభ్యులు పాల్గొన్నారు.

నిట్‌లో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

తాడేపల్లిగూడెం: ఏపి నిట్‌లో మంగళవారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభమైంది. ఈ లీగ్‌లో విద్యార్థులతో పాటు, బోధన, బోధనేతర సిబ్బందితో కలిపి మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి. 12 ఓవర్ల వంతున మ్యాచ్ సాగుతుంది. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ జీబి వీరేష్‌కుమార్, అసోసియేట్ డీన్ కిరణ్ తీపర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలను అరికట్టేలా చర్యలు

భీమవరం (ప్రకాశంచౌక్): ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం, నగదు, బహుమతులు వంటి పంపిణీని అరికట్టడానికి పగడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సిజర్ మేనేజ్‌మెంట్ ద్వారా నగదు, మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టేందుకు నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దులు, చెక్‌పోస్టులల వద్ద ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు. రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు ప్రచారానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. మద్యం దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తనిఖీలలో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

ప్రలోభాలపై నిఘా నేత్రం

- ఏలూరు రేంజ్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు
- ప్రతి నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ టీంలు
- ఏలూరు రేంజ్‌లో ఇంతవరకూ 8,559 కేసుల నమోదు
- రూ. 20 కోట్ల విలువైన నగదు, బంగారం, చీరలు, మద్యం సీజ్



కలపర్రు టోల్‌ప్లాజా వద్ద భారీగా బంగారం, వెండి వస్తువులను సీజ్ చేసిన అధికారులు



సాక్షి ప్రతినిధి, ఏలూరు: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏలూరు రేంజ్‌లో పోలీసులు నిఘా మరింత ముమ్మరం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా విస్తృత తనిఖీలు చేస్తున్నారు. వీఐపీ బందోబస్తు వరకు అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. మద్యం, నాటుసారా మొదలుకొని ఎన్నికల తాయిలాల్ని పెద్ద ఎత్తున సీజ్ చేసి వేల సంఖ్యలో కేసులు నమోదు చేశారు. నాలుగు నెలల వ్యవధిలో 9 కేటగిరిల్లో 8,559 కేసులు నమోదు చేసి 4,755 మందిని అరెస్టు చేసి రూ.20 కోట్లు విలువైన డబ్బు, చీరలు, మద్యం సీజ్ చేశారు.

జిల్లాలో 30 నుంచి 35 టీంలతో తనిఖీ

ఎన్నికల నియామవళి మేరకు ఏలూరు రేంజ్ పరిధిలోని 6 పోలీస్ జిల్లాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క ఫ్లయింగ్ స్క్వాడ్ టీం, ఒక్కొక్క సర్వేలెన్స్ టీం ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో సగటున 30 నుంచి 35 టీంలు పనిచేస్తున్నాయి. అంతర్ జిల్లాల చెక్‌పోస్టులను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశారు. ప్రధానంగా అన్ని రాజకీయ పార్టీల ప్రముఖుల, పార్టీ అధ్యక్షుల విస్తృత పర్యటనలు, బహిరంగ సభలు ఎక్కువ జరుగుతున్న క్రమంలో వీఐపీ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రచారం వేళ ప్రధాన పార్టీలు ఎదురుపడకుండా ప్రచారం సజావుగా సాగేలా, ఘర్షణలకు తావులేకుండా, స్థానికంగా చర్యలు తీసుకున్నారు. అభ్యర్థుల వారీగా ప్రచార షెడ్యూల్, బందోబస్తు, నోటిఫికేషన్ వచ్చాక నామినేషన్ సెంటర్ వద్ద బందోబస్తు, ఇతర చర్యలపై దృష్టి సారించారు. రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ రేంజ్ పరిధిలోని ఏలూరు, పశ్చిమగోదావరి, రాజమండ్రి, కోనసీమ జిల్లాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

8,559 కేసులు నమోదు

గతేడాది డిసెంబర్ 26 నుంచి ఏప్రిల్ 7 వరకు రేంజ్ పరిధిలో 8,559 కేసులు నమోదయ్యాయి. ప్రధానంగా 765 కేసులు నాటుసార విక్రేతలపై నమోదు చేసి 769 మందిని అరెస్టు చేశారు. రూ. 56.58 లక్షల విలువైన 23,116 లీటర్ల సారా సీజ్ చేశారు. 36 కేసులు నమోదు చేసి 1.75 లక్షల లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం చేశారు. పొరుగు రాష్ట్రాల నుంచి తెచ్చిన మద్యానికి సంబంధించి 591 కేసులు నమోదు చేసి 686 మందిని అరెస్టు చేశారు. రూ.33.85 లక్షల విలువైన మద్యాన్ని సీజ్ అలాగే 50 లీటర్ల టెట్రాప్యాకెట్లు సీజ్ చేశారు. పరిమితికి మించి మద్యాన్ని తీసుకువెళ్తున్న సంఘటనకు సంబంధించి 3,174 కేసులు నమోదు చేసి 3,176 మందిని అరెస్టు చేశారు. రూ.63.78 లక్షల విలువైన 11,857 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించి 44 కేసులు నమోదు చేసి 129 మందిని అరెస్టు చేసి రూ.6.91 లక్షల విలువైన నిల్వలు సీజ్ చేశారు.

భారీగా నగదు పట్టివేత

తనిఖీల్లో 3,808 కేసులు నమోదు చేసి రూ.9.55 కోట్ల నగదును సీజ్ చేశారు. 10 కేసుల్లో రూ.7.56 కోట్లు విలువైన బంగారం, వెండిని సీజ్ చేశారు. చీరలు, వాచీలు, ఇతర ఎన్నికల తాయిలాలకు సంబంధించి 131 కేసులు నమోదు చేసి రూ.65 లక్షల విలువైన ఉత్పత్తులు సీజ్ చేశారు. మొత్తంగా 8,559 కేసులు నమోదు చేసి 4,755 మందిని అరెస్టు చేసి రూ.20.41 కోట్లు విలువైన ఉత్పత్తులు సీజ్ చేశారు. 1862 మందిపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు.

ఇంగ్లిష్ స్పీకింగ్‌లో ఉచిత శిక్షణ

మేధా ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్ చిరంజీవి వెల్లడి

సాక్షి, హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్కారీ స్కూళ్లలో ప్రాథమిక విద్య నుంచి ఇంగ్లీషు మీడియాన్ని అందుబాటులోకి తేవడం ప్రశంసనీయమని 'మేధా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్' వ్యవస్థాపకుడు, చీఫ్ కోచ్ డాక్టర్ ఎ.చిరంజీవి అభిప్రాయపడ్డారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా ఏ రంగంలోనైనా ఇంగ్లీష్‌పై పట్టున్న వారికే అవకాశాలు మెరుగ్గా ఉంటున్నాయని చెబుతూ ఆసక్తి ఉన్నవారి కోసం తమ సంస్థ ఉచితంగా ఇంగ్లీషు స్పీకింగ్ కోర్సును అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసి 30 సంవత్సరాలవుతున్న సందర్భంగా ఈజీ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని తలపెట్టామని, ఆన్‌లైన్లో ఉచితంగా అందజేస్తామని చెప్పారు. స్పోకెన్ ఇంగ్లీష్ మాత్రమే కాకుండా దాదాపు 9 రకాల అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల రెండో వారం నుంచి తరగతులు ప్రారంభిస్తామని. రిజిస్ట్రేషన్ కోసం పైన ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకుంటే చాలని, వారి మొబైల్‌కు రిజిస్ట్రేషన్ లింకు వస్తుందన్నారు. లేదంటే 9866006662 ఫోన్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా వివరాలు పంపినా వారి మొబైల్ ఫోన్‌కు లింకును పంపిస్తామని వివరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 12 వరకు కొనసాగుతుందని, ఆ తర్వాత తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు.

కార్మిక, కర్షక సంక్షేమానికి ప్రాధాన్యం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



తణుకులో ఆటో యూనియన్స్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్ : కార్మికులు, కర్షకుల సంక్షేమం కోరే ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు పట్టణ ఆటో యూనియన్స్ ఆధ్వర్యంలో తణుకు బస్టాండ్ ఎదురుగా ఉన్న భారతమాత ఆటో యూనియన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కారుమూరి పాల్గొని మాట్లాడారు. పేదలను ఆర్థికంగా ఆదుకోవాలనే ప్రధాన లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పారదర్శకంగా సంక్షేమాన్ని అందచేశారన్నారు. ముఖ్యంగా కార్మికుల పిల్లలు కార్మికులుగా మిగిలిపోకూడదని, ఆటో డ్రైవర్స్ పిల్లలు ఆటో డ్రైవర్లుగా మారకూడదనే మంచి ఆలోచనతో కోట్లాది రూపాయిలు వెచ్చించి పేదల విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు మాట్లాడుతూ మీకు ఏ ప్రభుత్వం మంచి చేసిందో, మీకు ఏ పాలకులు మంచి చేశారనే విషయాన్ని ఆత్మపరిశీలన చేసుకుని వారికి అండగా నిలబడాలని కోరారు. వాహనమిత్ర ద్వారా కూడా మీకు సీఎం జగన్ అండగా నిలబడ్డారని అన్నారు. భారత మాత ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పంగం రాంబాబు, కంచుమర్తి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆటోలు రోడ్డుపైకి వెళ్లాలంటే భయపడే వారని, జగన్ ప్రభుత్వ హయాంలో మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనోపాధి పొందుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరమల్లు ఫణీంద్రకుమార్, పట్టణ అధ్యక్షుడు చేశెట్టి లలితా శంకర్, కాపు సంఘ అధ్యక్షుడు వంటెద్దు ఈశ్వరప్రసాద్, తణుకు పట్టణ ఆటో యూనియన్స్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

చూసిన కనులదే భాగ్యం

- వేడుకగా శ్రీవారికి ఉగాది ఉత్సవం
- వెండి శేషవాహనంపై తిరువీధి సేవ



ఉగాది మండపంలో పంచాంగ పఠనాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



ఆలయం నుంచి ఉభయ దేవేరులతో వెండి శేషవాహనంపై ఉగాది మండపం వద్దకు తరలివెళుతున్న శ్రీవారు

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రంలో ఉగాది ఉత్సవం మంగళవారం రాత్రి కనులపండువగా జరిగింది. స్థానిక ఉగాది మండపంలో ఈ వేడుకను అర్చకులు, పండితులు వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లు మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయం నుంచి ఉగాది మండపం వద్దకు వెండి శేష వాహనంపై తరలివచ్చారు. ఉభయ దేవేరులతో శ్రీవారు కొలువైన శేషవాహనం ఉగాది మండపం వద్దకు చేరుకునే సరికి అక్కడున్న భక్తులు స్వామికి నీరాజనాలు సమర్పించారు. అంతకుముందే మండపాన్ని సుగంధభరిత పుష్పమాలికలు, మామిడి తోరణాలు, అరటి బోదెలు, విద్యుద్దీప తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. మండపంలో ఏర్పాటు చేసిన రజిత సింహాసనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వేంచేపు చేసి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు, పండితులు శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని పఠించి, రాశి ఫలాలను చదివి భక్తులకు వినిపించారు. అనంతరం శ్రీవారు, అమ్మవార్లకు నీరాజనాలు సమర్పించారు. అనంతరం పండిత సత్కారాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు, ఈఓ వేండ్ర త్రినాథరావు, అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, ఆగమ విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టంకడదాం



కేపీ పాలెం నార్త్‌లో ప్రచారం చేస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: చెప్పాడంటే చేసే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ప్రజాశ్వీరాద ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని కేపీ పాలెం నార్త్ పంచాయతీలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఆయన స్థానిక కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రచారం చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత లబ్ధిదారులకు సాయాన్ని వివరిస్తూ రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యపుతిప్ప నుంచి మోళ్లపర్రు వయా కేపీ పాలెం నార్త్ వరకు రూ.4.30 కోట్లతో రహదారి నిర్మించుకున్నామని, ఇదే గ్రామంలోని మెట్రేవు నుంచి అల్లం వారి మెరక, మోళ్ళపర్రు బీచ్ వరకూ రూ 8. కోట్లతో రహదారులను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ముత్యాలపల్లి, మోళ్ళపర్రు బీచ్ వయా మోడి పేరుపాలెం సెంటర్ వరకు రూ.28 కోట్లతో చేపట్టిన రహదారి పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. గ్రామంలోని మంచినీటి చెరువు ద్వారా నాలుగు గ్రామాలు, సుమారు 12 ప్రాంతాలకు తాగు నీరందిస్తున్నామని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ఆర్యవైశ్యులు



వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: సీఎం జగన్ పాలన మెచ్చి ఆర్యవైశ్యులు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం పట్టణంలో ఆర్యవైశ్యులకు చెందిన 16 కుటుంబాలు గుడాల గోపి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు మెడలో వేసి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు ఈబీసీ నేస్తం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రముఖ కిరాణా వ్యాపారి పైడి వీరాంజనేయులు, కొత్త మురళి, గాదంశెట్టి నరసింహరావు, బొచ్చు రామసునీత, బొచ్చు వెలుగొండయ్య, దేవత వెంకట సత్యనారాయణ, యెండూరి టీవీఆర్ కుమార్, డా. పైడి గుప్త, గ్రంధి హరిబాబు, పి.సుజాత, పి.కృష్ణవేణి, గాదంశెట్టి జయచిత్ర, ఎం.కనకదుర్గ, డి.సీతామహాలక్ష్మి, కొత్త ఝాన్సీ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని కొవ్వాడ అన్నవరంలో మంగళవారం టీడీపీ, జనసేన నురంచి 50 మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వారికి వెఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు నుంచి రూ.10 లక్షల వరకు మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.



టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలను వైఎస్సార్‌సీపీలో ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

అంబులెన్స్‌ల వసూళ్లకు అడ్డుకట్ట



భీమవరం (ప్రకాశం చౌక్): రోగులు ప్రాణాపాయంలో ఉన్నప్పుడు వారిని వెంటనే ఆస్పత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడాల్సిన అంబులెన్స్ నిర్వాహకులు అధిక చార్జీలు వసూలు చేస్తూ రోగుల బంధువుల జేబుకు చిల్లుపెడుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు అనేక ఫిర్యాదుల రావడంతో చర్యలకు ఉపక్రమించారు. ప్రభుత్వం నిర్దేశించిన రవాణా చార్జీల మేరకు మాత్రమే అంబులెన్సులను నిర్వహించాలని అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులకు ముందుగా అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఫిర్యాదులకు వాట్సప్ నెంబర్లు

ప్రతి అంబులెన్స్‌లో ఖచ్చితంగా చార్జీల పట్టిక ఉండేలా చూస్తున్నారు. సౌకర్యాలు, దూరం అనుసరించి రూ.800 నుంచి రూ.20,000 వరకు చార్జీ నిర్ణయించారు. ప్రైవేట్ నిర్వాహకులకు సదస్సు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. ఏదైనా ఫిర్యాదు ఉంటే 85008 14033, 93904 11784, 91542 94686 నెంబర్లకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడానికి ఏర్పాట్లు చేశారు.

ప్రైవేట్ అంబులెన్స్‌లకు నిర్దేశించిన చార్జీలు

- మారుతి ఓమ్ని ఎకో, బొలెరో, ట్రాక్స్ (తుఫాన్) వాహనాలకు 10 కిలోమీటర్ల పరిధిలో రూ.800 ,టెంపో ట్రావెలర్‌కు రూ.1,000
- 11 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో రూ.1,400 నుంచి రూ.1,600
- 21-30 కి.మీ. పరిధిలో రూ.1600 నుంచి రూ.1,800
- 31-40 కి.మీ. పరిధిలో రూ.1,800 నుంచి రూ.2,100
- 41-50 కి.మీ. పరిధిలో రూ.2,300 నుంచి రూ.2,600
- 51-60 కి.మీ. పరిధిలో రూ. 2,500 నుంచి రూ.2,800
- 61-70 కి.మీ. పరిధిలో రూ.2,700 నుంచి రూ.3,000
- 71-80 కి.మీ. పరిధిలో రూ.2900 నుంచి రూ.3,700
- 81-90 కి.మీ. పరిధిలో రూ.3,100 నుంచి రూ.3,400
- 91-100 కి.మీ. పరిధిలో రూ.3,300 నుంచి రూ.4,000
- 101-110 కి.మీ. పరిధిలో రూ.3,600, రూ.4,200 నిర్ధారించారు.

భీమవరం నుంచి విజయవాడ లేక రాజమండ్రి తీసుకువెళ్లడానికి మారుతి ఓమ్ని ఎకో, బొలెరో, ట్రాక్స్ (తుఫాన్) వాహనాలకు రూ.4,500 నుంచి రూ.8,000, భీమవరం టు గుంటూరు లేక కాకినాడ వెళ్లడానికి రూ.5000 నుంచి రూ.8,000, భీమవరం నుంచి హైదరాబాద్ తీసుకెళ్లడానికి రూ.14,000, టెంపో ట్రావెలర్‌కు రూ.20,000గా నిర్ణయించారు.

అధిక చార్జీ వసూలు చేస్తే చర్యలు



ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం. కలెక్టర్ ఆదేశాల మేరకు అంబులెన్స్ చార్జీల నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నాం. నిర్దేశించిన చార్జీల మేరకే వసూలు చేయాలి. ప్రతి అంబులెన్స్‌లో ధరల పట్టిక ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ ఆసుపత్రులకు 300 మీటర్ల దూరంలో ప్రైవేట్ అంబులెన్సులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులిచ్చాం.

– టి.ఉమా మహేశ్వరరావు, జిల్లా రవాణా అధికారి

క్లుప్తంగా

11న బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సమావేశం

ఏలూరు రూరల్: పాలకొల్లు వద్ద అల్లంపర్రు మాంటిసోరి స్కూల్ ఆవరణలో ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 11న నిర్వహించనున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, కార్యదర్శి గవ్వ శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లా అసోసియేషన్‌ను ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా అసోసియేషన్లుగా విభజించడంపై సభ్యులు చర్చిస్తారని కోశాధికారి కె.మురళీకృష్ణ వివరించారు.

క్యాంప్‌బెల్ కెనాల్‌కు తాగునీరు విడుదల



క్యాంప్‌బెల్ కెనాల్‌కు విడుదల చేసిన నీరు

ముదినేపల్లి రూరల్: మండలంలో ప్రధానమైన క్యాంప్‌బెల్ పంటకాలువకు అధికారులు తాగునీటిని విడుదల చేశారు. దీంతో పలు గ్రామాల్లోని మంచినీటి చెరువులను తాగునీటితో నింపే అవకాశం ఏర్పడింది. మండలంలో మంచినీటి చెరువులు అడుగంటి తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి స్థితిలో ఒక్కసారిగా క్యాంప్‌బెల్ కాలువకు 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో తాగునీటి సమస్య పరిష్కారానికి అవకాశం ఏర్పడింది. పంచాయతీల కార్యదర్శుల అప్రమత్తమై ఆయిల్ ఇంజన్లతో నీటిని మంచినీటి చెరువులకు లిఫ్ట్ చేసుకోవాలని నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు.

మద్ది క్షేత్రం.. భక్తజన సంద్రం



భక్తసంద్రమైన గురవాయిగూడెం మద్ది క్షేత్రం

జంగారెడ్డిగూడెం రూరల్: ప్రముఖ పుణ్య క్షేత్రం మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి క్షేత్రం మంగళవారం భక్తజన సంద్రమైంది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడం, ఉగాది పండుగ కూడా కలిసి రావడంతో వేకువ జామునుంచే క్షేత్రంలో భక్తుల సందడి ప్రారంభమైంది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 9 గంటలకు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ప్రారంభించారు. భక్తులు పంచాగ శ్రవణం కార్యక్రమాన్ని వీక్షించారు. 108 ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. రూ.2,25,302 ఆదాయం వచ్చిందని, 2వేల మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఈవో చెప్పారు. అలాగే గురవాయిగూడెంలో శ్రీఅయ్యప్పస్వామి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నోటా.. తూటా

- ఏలూరు జిల్లాలో నోటాకు పెరుగుతున్న ఓట్లు
- 2019 ఎన్నికల్లో నోటా ఖాతాలో 19,648 ఓట్లు
- చాలా చోట్ల జాతీయ పార్టీల అభ్యర్థుల కంటే ఆధిక్యం



నూజివీడు: 'నన్ ఆఫ్ ది ఎబౌవ్'కు సంక్షిప్త రూపమే నోటా. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నచ్చకపోతే ఓటరు తన ఓటు వేయడానికి ఆసక్తి చూపడు. దీంతో ఆ ప్రభావం ఓటింగ్ శాతంపై పడుతుందని గుర్తించిన ఎన్నికల సంఘం నోటా మీటను అమలులోకి తీసుకువచ్చింది. 2013 నుంచి నోటా అమలులోకి రాగా 2014, 2019 ఎన్నికల్లో ఓటర్లు దీనిని విస్తృతంగా వినియోగించుకున్నారు. ఈవీఎంపై పోటీలో ఉన్న అభ్యర్థుల పార్టీ గుర్తులతో పాటు అన్నింటికన్నా కింద నోటా మీట కూడా ఓటర్లకు అందుబాటులో ఉంటుంది. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరికీ ఓటు వేయకూడదనుకుంటే నోటాకు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. నోటా బటన్ నొక్కితే ఏ అభ్యర్థికి ఓటు పడదు. కానీ ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు గానే ఎన్నికల సంఘం పరిగణిస్తుంది. ఈ క్రమంలో నోటాకు రానురాను ఓట్లు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. 2019 ఎన్నికల్లో ఏలూరు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి నోటాకు 19,648 ఓట్లు వచ్చాయి. కొన్ని నియోజకవర్గాల్లో అప్పట్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కంటే నోటాకే ఎక్కువ ఓట్లు పడటం గమనార్హం.

2019 ఎన్నికల్లో నోటాకు పోలైన ఓట్ల వివరాలు

- నూజివీడు నియోజకవర్గంలో నోటాకు 2,247 ఓట్లు వచ్చాయి. ఇది మొత్తం ఓట్ల శాతంలో 1.12 శాతం. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకంటే నోటాకు ఎక్కువ ఓట్లు పడ్డాయి. మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ చేయగా 8 మంది నోటా కంటే తక్కువ పోలయ్యాయి.
- ఏలూరు నియోజకవర్గంలో నోటాకు 1,524 ఓట్లు రాగా, ఇక్కడ కూడా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నోటా కంటే వెనకబడి ఉన్నారు. మొత్తం 9 మంది అభ్యర్థులుండగా నోటా కన్నా ఐదుగురు అభ్యర్థులు వెనుకబడి ఉన్నారు. ఇక్కడ మొత్తం ఓట్ల శాతంలో 0.9 శాతం నోటాకు పోలయ్యాయి.
- చింతలపూడి నియోజకవర్గంలో నోటాకు 3,477 ఓట్లు రాగా, ఇది మొత్తం ఓట్ల శాతంలో 1.6 శాతం ఉంది. బీజేపీ కన్నా నోటాకు ఇక్కడ ఎక్కువ ఓట్లు వచ్చాయి. మొత్తం 11 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ఆరుగురు అభ్యర్థులు నోటా కంటే వెనుకబడ్డారు.
- పోలవరం నియోజకవర్గంలో నోటాకు 6,004 ఓట్లు పోలవ్వగా, మొత్తం ఓట్ల శాతంలో 2.81 శాతంగా ఉంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి నోటా కంటే ఎక్కువ వచ్చినప్పటికీ బీజేపీ అభ్యర్థికి మాత్రం తక్కువ వచ్చాయి. మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ చేయగా ఏడుగురు అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.
- దెందులూరు నియోజకవర్గంలో నోటాకు 2,546 ఓట్లు రాగా, మొత్తం ఓట్ల శాతంలో 1.36 శాతంగా ఉంది. ఇక్కడ కూడా జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు నోటా కంటే వెనుబడి ఉన్నాయి. ఇక్కడ నుంచి మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా తొమ్మిది మందికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.
- ఉంగుటూరు నియోజకవర్గంలో నోటాకు 2,321 ఓట్లు రాగా, మొత్తం ఓట్ల శాతంలో ఇది 1.33 శాతం. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నోటా కంటే వెనుకబడి ఉండగా, మొత్తం 9 మంది పోటీ చేయగా నలుగురికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.
- కైకలూరు నియోజకవర్గంలో నోటాకు 1,529 ఓట్లు రాగా, మొత్తం ఓట్ల శాతంలో ఒక శాతం నోటాకు వచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి నోటా కంటే తక్కువ ఓట్లు రాగా, మొత్తం 15 మంది పోటీ చేయగా 10 మంది అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.

జగన్‌కు శెట్టిబలిజ మహానాడు సంఘీభావం

- టీడీపీ కూటమికి ఒక్క ఓటు వేయం
- రాజ్యాంగాన్ని హరించే శక్తులను తరిమికొడతాం
- ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: శెట్టిబలిజలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శెట్టిబలిజ మహానాడు పూర్తి మద్దతు ఇస్తుందని రాష్ట్ర శెట్టిబలిజ మహానాడు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు వెల్లడించారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇద్దరు శెట్టిబలిజ ఎంపీలకు, అలాగే 7 అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించిన సీఎం వైఎస్ జగన్‌కు రాష్ట్రంలోని శెట్టిబలిజ కులస్తులంతా రుణపడి ఉంటారన్నారు. రెండు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ స్థానాలను తమకు ఏకగ్రీవంగా ఇచ్చిన సీఎం జగన్ రుణం తీర్చుకుంటామన్నారు. టీడీపీ కూటమికి ఒక్క ఓటు కూడా వేయమని ఆయన ఘంటాపథంగా చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో మతం ముసుగులో ఓట్లు కొల్లగొట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి, అలాగే కొన్ని కార్పొరేట్ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్నారు. పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, అలాగే నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించుకుంటామని ఎమ్మెల్సీ సూర్యనారాయణ వివరించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తదితరులు పాల్గొన్నారు.

కాపు రిజర్వేషన్లపై చంద్రబాబు వైఖరి తెలపాలి



తణుకులో కాపు రిజర్వేషన్‌లపై చంద్రబాబు వైఖరిని ప్రశ్నిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐక్యవేదిక నాయకులు

తణుకు టౌన్: పవన్ కల్యాణ్‌ను అడ్డుపెట్టుకుని కాపు ఓట్లను పొందాలని చూస్తున్న చంద్రబాబు నాయుడు కాపుల రిజర్వేషన్‌ల గురించి పట్టించుకోవడంలేదని కాపు ఐక్యవేదిక నాయకులు విమర్శించారు. మంగళవారం తణుకులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాపు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కాపులకు పవన్, చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు కళ్లలో ఆనందం కోసమే పవన్ కల్యాణ్, ఇతర కాపు నాయకులు వ్యవహరిస్తున్నారు తప్ప కాపుల న్యాయమైన డిమాండ్‌లను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల పొత్తులో కాపుల ఓట్లు పొందేందుకు వారి ప్రయోజనాలు కాపాడామని చెబుతున్నారే తప్ప ఏవిధంగా కాపాడతారో చెప్పడం లేదన్నారు. కాపుల చిరకాల డిమాండ్ రిజర్వేషన్ తిరిగి పునరుద్ధరించడం మాత్రమేనన్నారు. అప్పట్లో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని, ఆచరణ సాధ్యం కానీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లో 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనేది ఏమాత్రం సమంజసం కాదన్నారు. త్వరలో కాపులకు రిజర్వేషన్‌లకు సంబంధించి కార్యాచరణ ప్రకటించి ఎన్నికల ప్రచారం చేస్తే బాగుంటుందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాపుల రిజర్వేషన్‌కు సంబంధించి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలతో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ కోటిపల్లి అయ్యప్ప, రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి మహేశ్, రాష్ట్ర కో-కన్వీనర్ పంచాది రంగారావు, రాష్ట్ర కో-చైర్మన్ వంగా ఆంజనేయులు పాల్గొన్నారు.

వలంటీర్ల సత్తా చూపుతాం



రాజీనామా పత్రాలను అధికారికి అందజేస్తున్న వెలివర్రు, చిలుకూరు వలంటీర్లు

ఉండి: టీడీపీ, జనసేన నాయకుల వేధింపులు భరించలేకే తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు వెలివర్రు, చిలుకూరు గ్రామ వలంటీర్లు స్పష్టం చేశారు. మంగళవారం గ్రామసచివాలయ కార్యదర్శి సాత్వీకంకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమను వలంటీర్లుగా నియమించి సమాజంలో ఎంతో గౌరవాన్ని కల్పించారన్నారు. అలాగే అవ్వాతాతలకు, వృద్ధులకు, రోగులకు, దివ్యాంగులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా, బాధ్యతగా విధులు నిర్వర్తించామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తాము ఎక్కడికి వెళ్లినా టీడీపీ, జనసేన నాయకులు ఫొటోలు తీసి అనుమానపు చూపులతో వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఇంట్లో నుంచి బయటకు వస్తే చాలు ఎవరితో మాట్లాడినా ఫొటోలు తీసి కట్టుకథలు అల్లి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని వాపోయారు. తమను సాధారణ వ్యక్తుల్లా కూడా బయట తిరగనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన నాయకులు ఫిర్యాదు చేసిన వెంటనే అధికారులు కనీస విచారణ లేకుండానే తమపై చర్యలు తీసుకోవడం బాధగా ఉందన్నారు. ఇటీవలే ఉణుదుర్రులో 9 మంది వలంటీర్లను సస్పెండ్ చేశారన్నారు. తమపై కక్షకట్టిన జనసేన, టీడీపీ నాయకులకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. తాము రాజీనామా చేసిన అనంతరం జగనన్న గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. తమ పరిధిలోని ప్రజలకు వైఎస్ జగన్ ప్రభుత్వం వల్ల కలిగిన మంచిని వివరంగా చెబుతామన్నారు. ఇంతవరకు తాము చేయని పనులను చేసినట్లుగా కక్షతో ఫిర్యాదులు చేశారని, తమ ఉద్యోగాలకు రాజీనామా చేసిన తరువాత తమ తడాఖా ఏంటో టీడీపీ, జనసేన నాయకులకు చూపిస్తామని వలంటీర్లు స్పష్టం చేశారు.

ఉపవాసాలతో దైవభీతి

జమాతే ఇస్లాం హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రఫీక్



తణుకు ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మహ్మద్ రఫీక్

తణుకు టౌన్: పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ నెలలో ఉపవాసాలు చేయడం ద్వారా దైవభీతి కలుగుతుందని జమాతే ఇస్లాం హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ చెప్పారు. మంగళవారం సాయంత్రం తణుకు వేల్పూరు రోడ్డులో గల మసీదులో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా మానవులంతా ఒక్కటే అని పవిత్ర ఖురాన్ చెబుతోందని, అలాంటి ఖురాన్ ఏర్పడిన రంజాన్ కావడంతో ముస్లింలు ఉపవాసాలు చేస్తారని చెప్పారు. ఉపవాసాల ద్వారా చెడును తొలగించాలని, మానవాళిని రక్షించాలనే ఉద్దేశంతో ఉపవాసాలు చేస్తారని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో ఉపవాసాల ప్రాధాన్యత ఎక్కువ అన్నారు. మంచి చెడుల మధ్య విచక్షణను పటిష్టం చేసేది రంజాన్ ఉపవాసమన్నారు. మనిషి ఆంతరంగిక ప్రవర్తన, బహిరంగ ప్రవర్తనను సమన్వయం చేసేదిగా రంజాన్ ఉపవాసం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు రహ్మాన్, జమాతే ఇస్లాం హింద్ తణుకు అధ్యక్షుడు మహ్మద్ అలీ, డాక్టర్ హుస్సేన్ అహ్మద్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.6.21 లక్షల నగదు సీజ్



విజయరాయి వద్ద తనిఖీల్లో పాల్గొన్న తహసీల్దార్, ఎస్సై బృందం

పెదవేగి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పలు చెక్‌పోస్టుల వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ.6.21 లక్షల నగదు పట్టుబడగా, అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. మండలంలోని విజయరాయి సమీపంలో బలివే అడ్డరోడ్డు వద్ద ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి బి.నరసయ్య వాహనాల తనిఖీలు చేస్తుండగా, అనపర్తి నుంచి ధర్మాజీగూడెం మీదుగా ఏలూరుకు ద్విచక్రవాహనంపై వెళుతున్న చందురెడ్డి, శంకరరావులను ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా, ఎటువంటి ఆధారాలు లేని రూ.1.35 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే లింగపాలెం మండలానికి చెందిన పాస్టర్ ఏలియ్య కారులో తరలిస్తున్న రూ.1.50 లక్షలను గుర్తించి సీజ్ చేసినట్లు తహసీల్దార్ సూర్యప్రభ చెప్పారు. చర్చి విశ్వాసుల నుంచి తీసుకున్న సొమ్ముగా పాస్టర్ ఏలియ్య చెబుతున్నారన్నారు. ఆధారాలు చూపితే నగదు తిరిగి ఇచ్చేస్తామని తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లేని రూ.1.21 లక్షల నగదు స్వాధీనం చేసుకుని ఏఆర్‌వో స్లీవజోజికి అందజేశారు. రామనుజపురం నుంచి జంగారెడ్డిగూడెంకు మోటార్‌సైకిల్‌పై వెళుతున్న ఒక వ్యక్తి రూ. 1,21,060 నగదు తీసుకువస్తుండగా గుర్తించామన్నారు. ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి ఏఆర్‌వోకు అందజేశామని, ఏఆర్‌వో నుంచి సదరు నగదు ట్రెజరీకి పంపినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి కేవీ రమణ చెప్పారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుళ్లు అబ్బులు, మంగరాజు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు



కామవరపుకోట తనిఖీల్లో పట్టుబడిన సొత్తును స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

కామవరపుకోటలో..

కామవరపుకోట: కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్టు వద్ద మంగళవారం వాహనాల తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు వద్ద నుంచి ఎటువంటి ఆధారాలు లేని రూ. 2.15 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మండల ఎన్నికల ఇన్‌చార్జి అధికారి కె.బాబురావు చెప్పారు. రావికంపాడుకు చెందిన ఒక వ్యక్తి రూ.60 వేల నగదు, పాత గండిగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ నుంచి రూ.1.55 లక్షల నగదును స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఏఎస్ఐ పీవీ స్వామికి అందజేసినట్లు బాబురావు తెలిపారు. తగిన ఆధారాలు చూపించినట్లయితే ఏలూరు ఎన్నికల ట్రెజరీ కార్యాలయంలో ఈ నగదును వెనక్కి ఇవ్వటానికి 24 గంటలు అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. వాహనాల తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ కె.రమేష్, కానిస్టేబుల్స్ కె.రామకృష్ణ, ఎం.నాగార్జున, షేక్. నాగూర్ సాయి పాల్గొన్నారు.


వ్యక్తిపై దాడి కేసులో ఇద్దరి అరెస్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భీమవరం డీఎస్పీ వి. నారాయణస్వామి రెడ్డి

భీమవరం: మస్కట్ నుంచి తిరిగి వచ్చిన ఓ వ్యక్తిపై దాడి చేసి నగదు, ఖరీదైన వస్తువులు అపహరించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి చెప్పారు. మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. తోకతిప్ప గ్రామానికి చెందిన పొన్నాల వీర్రాజు మూడేళ్ల క్రితం జీవనోపాధి కోసం మస్కట్ వెళ్లి ఈ నెల 2న హైదరాబాద్ నుంచి భీమవరానికి బస్సులో వచ్చి అంబేడ్కర్ సెంటర్‌లో దిగి తన స్వస్థలం తోకతిప్ప గ్రామానికి వెళ్లేందుకు ఆటో కోసం నిరీక్షిస్తున్నాడు. యలమంచిలి గ్రామానికి చెందిన చింతాడ జయరాజు, మెంటేవారితోటకు చెందిన జల్లి సురేంద్ర అతని వద్దకు వెళ్లి ఆటోలో తీసుకువెళతామని చెప్పి రూ.500 కిరాయికి మాట్లాడుకుని పెట్రోలు పోయించి, టిఫిన్ చేసి వెళ్దామని పొన్నాల వీర్రాజుకు చెప్పి బైపాస్ రోడ్డు మీదుగా మెంటేవారి తోటకు తీసుకుని వెళ్లి బ్రిడ్జి ప్రక్కన ఆటో నిలిపి ఖాళీ బీర్ బాటిల్‌తో పొన్నాల వీర్రాజు తల పగలగొట్టారు. తీవ్ర గాయాలపాలైన వీర్రాజును అక్కడే వదిలేసి మస్కట్ నుంచి తెచ్చిన వస్తువులను ఇండియా, మస్కట్ కరెన్సీని అపహరించి పరారయ్యారు. ఘటనపై పట్టణ సీఐ అడబాల శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈనెల 8న మెంటేవారితోట బైపాస్ రోడ్డు వద్ద నిందితులు చింతాడ జయరాజు, జల్లి సురేంద్రలను అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తు, రూ.1200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. 2 కిలోమీటర్ల మేర 40 సీసీ కెమెరాలను పరిశీలించి నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. తక్కువ సమయంలో కేసును ఛేదించిన సీఐ అడబాల శ్రీను, సహకరించిన ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

వైభవంగా ఉగాది వేడుకలు



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం భీమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. తొలుత కలశంతో మావుళ్ళమ్మ దేవస్థానం వరకు శోభాయాత్ర నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన సంప్రదాయాలకు అద్దంపట్టేలా 39 ఏళ్లుగా ఈ వేడుకలను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. డీఈఓ ఆర్.వెంకట రమణ, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి పి.సుజాత రాణి, జిల్లా ఖజానా అధికారి జి.గణేష్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. సంస్కృతీ సంప్రదాయాలు లలిత కళలతో ముడిపడి ఉన్నాయన్నారు. జాతి, కులమత రహితంగా ఈ ఉగాది అవార్డులు అందించడం అమోఘమని అన్నారు. రాష్ట్ర మున్సిపల్ మెజిస్ట్రేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వడుపు గోపి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షుడు కంతేటి వెంకట రాజు, కనుమూరి సత్యనారాయణ రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రమణ వరుసగా అవార్డులు అందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 39 ఏళ్లుగా అందరి సహకారంతో జాతి కులమత రహితంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగులు, సంఘ సేవకులు, మహిళలు, విద్యావేత్తలు, కార్మికులకు సైతం ఉగాది పురస్కారాలు అందించామని, 54 మంది విద్యార్థులకు రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో ప్రశంసాపత్రాలు అందించామని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.సాయి దుర్గాప్రసాద్, ఎస్టీవో అల్లూరి రవివర్మ, ఆర్టీసీ డీఎం సత్యనారాయణ మూర్తి, అరసవల్లి సుబ్రమణ్యం, సర్ సీవీ రామన్ స్కూల్ డైరెక్టర్ రవణం వేణుగోపాల్, ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో చింతమనేని చిందులు

ద్వారకాతిరుమల: శ్రీవారి కొండపైన దేవస్థానం టోల్‌గేట్ సిబ్బందిపై దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకరరావు మంగళవారం చిందులు తొక్కారు. అంతటితో ఆగకుండా అక్కడున్న బారిగేట్‌ను పక్కకు నెట్టి, సిబ్బందిని బెదిరించి మరీ వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళితే.. శ్రీవారి దర్శనార్థం ఉదయం చింతమనేని ప్రభాకరరావు తన భార్యతో పాటు మరో ఇద్దరితో కలిసి రెండు కార్లలో క్షేత్రానికి విచ్చేశారు. అయితే టోల్‌గేట్ వద్దకు వచ్చేసరికి వారి కార్లకు ముందు భక్తుల కార్లు ఉన్నాయి. నిమిషం కూడా ఆగకుండా వీఐపీలు వెళ్లే మార్గంలోంచి వెళ్లేందుకు ప్రయత్నించారు. బ్యారికేడ్ అడ్డు రావడంతో అక్కడ ఆగిన చింతమనేనికి ఇటుగా వెళ్లకూడదని సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో చింతమనేని వెంటనే కారు దిగి బ్యారికేడ్‌ను పక్కకు నెట్టి, టోల్‌గేట్, సెక్యూరిటీ సిబ్బందిపై రుసరుసలాడారు. మీ సంగతి తరువాత చూస్తానని బెదిరించి మరీ, టోల్ రుసుము చెల్లించకుండా దురుసుగా కొండపైకి వెళ్లారు. టోల్‌గేట్ సిబ్బందిపై చింతమనేని గొడవ పడిన సమయంలో అక్కడున్న వారంతా ముక్కున వేలేసుకున్నారు.

పేదరోగులకు భరోసా ఆరోగ్య ఆసరా

- చికిత్స అనంతరం రోగుల జీవనోపాధికి నగదు జమ
- రోజుకు రూ. 225లు చొప్పున అందజేత
- తణుకు నియోజకవర్గంలో రూ. 7.41 కోట్లు చెల్లింపులు

తణుకు అర్బన్: గతంలో ఏదైనా రోగమొస్తే నయం చేసుకోవడానికి ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చేది. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి లక్షలాది మందికి పునర్జన్మని ప్రసాదించారు. ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి అదే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదల పాలిట అపర సంజీవినిగా మార్చారు. వైద్యం కోసం ఏ కుటుంబ రోడ్డున పడకుండా, ఏ వ్యాధికైనా వారికయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరించేలా ఆరోగ్యశ్రీ పథకంలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.5లక్షలుగా ఉన్న పరిమితిని రూ.25లక్షలకు పెంచారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంపై లబ్ధిదారులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదే వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ఆరోగ్య ఆసరా పథకంతో రోగులకు మరింత బాసటగా నిలబడాలనే లక్ష్యంతో వైద్యం పొందిన రోగులు, శస్త్రచికిత్స చేయించుకున్న రోగులు, బాలింతలకు విశ్రాంతి సమయంలో ఉపాధి అందించేందుకు రోజుకు రూ. 225లు చొప్పున అందజేస్తున్నారు. సుమారుగా 5 నెలల విశ్రాంతి అవసరమైతే ఆ విశ్రాంతి కాలమంతా రోగుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుంది. దీంతో సదరు రోగి విశ్రాంతి సమయంలో అవసరమైన పోషకాహారాన్ని తీసుకునేందుకు ఈ మొత్తం సద్వినియోగపడుతుంది.



తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రి


తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ క్యాబిన్

వైఎస్సార్ ఆరోగ్య ఆసరా చరిత్రాత్మకం



డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం చరిత్రాత్మకంగా నిలుస్తోంది. ముఖ్యంగా వైద్యసేవలు, శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు విశ్రాంతి సమయంలో జీవనోపాధి కోసం రోజుకు రూ. 225లు చొప్పున విశ్రాంతి సమయమంతా రోగులకు వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేస్తున్నారు. ఆరోగ్యశ్రీని రూ. 25 లక్షలకు పెంచడమే కాకుండా ఆసరా పేరుతో రోగులను ఆదుకుంటున్న సీఎం జగన్‌ను రోగులు వేనోళ్ల పొగుడుతున్నారు. మహానేత వైఎస్సార్ సృష్టించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత ప్రకాశవంతంగా అమలుచేస్తూ పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పించారు.

– కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి

ఆరోగ్య ఆసరాతో బాలింతకు రూ. 5వేలు



పేదలు వివిధ శస్త్రచికిత్సలు చేయించుకుని మంచానికే పరిమితమైన సందర్భాల్లో జీవనోపాధి లేక అప్పులపాలై పోయే పరిస్థితి ఉంది. ఈ సమస్యను గమనించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2019లో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకాన్ని సృష్టించి రోగులకు పోషకాహారం తీసుకునే వెసులుబాటుతో పాటు ఇంటి ఖర్చులకు కూడా డబ్బు జమచేస్తున్నారు. ముఖ్యంగా ప్రసవం అయిన బాలింతలందరికీ డిశ్చార్జ్ సమయంలో రూ. 5వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు జమచేస్తుంది ప్రభుత్వం. – డాక్టర్ దాట్ల సుందరరామరాజు, వైఎస్సార్‌సీపీ వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు

తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో...

150 పడకలున్న తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రికి నిత్యం 500లకు పైగా అవుట్ పేషెంట్స్ వస్తుంటారు. ఇందులో అధికశాతం గర్భిణులు వస్తుండగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఈఎన్‌టీ, కంటి, డెంటల్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, స్కిన్ స్పెషలిస్ట్, మానసిక వైద్యులు ఇలా ప్రతి విభాగానికి రోగులు వైద్యసేవలు పొందుతూ అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో వైద్యసేవలు పొందినవారికి వైఎస్సార్ ఆరోగ్య ఆసరాలో భాగంగా డిశ్చార్జ్ అనంతరం వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ అవుతుంది. ముఖ్యంగా పెరాలసిస్ రోగుల వైద్యసేవలకు సంబంధించి అధికశాతం నగదు రోగుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతున్నట్లుగా వైద్యాధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా విశ్రాంతి సమయం అంతా మందులు కూడా ఉచితంగానే అందిస్తున్నారు.

తణుకు నియోజకవర్గంలో రూ. 7.41 కోట్లు

తణుకు నియోజకవర్గంలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాలకు సంబంధించి ఈ 58 నెలల కాలంలో 2,495 మంది రోగులకుగాను రూ. 7.41 కోట్లు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరాలో భాగంగా బ్యాంకు ఖాతాలకు జమచేశారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రితో పాటు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఉన్న ప్రైవేటు నెట్ వర్క్ ఆస్పత్రుల్లో కూడా ఆరోగ్య ఆసరా అమలవుతుంది. అంతేకాకుండా తణుకు నియోజకవర్గంలో ఉన్న 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకున్న బాలింతలకు సైతం రూ. 5వేలు చొప్పున డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా అందుతోంది.

క్లుప్తంగా

బలుసులమ్మ తల్లికి చీర, సారె సమర్పణ


బలుసులమ్మ తల్లికి సారె సమర్పిస్తున్న పడాల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పడాల గ్రామంలో వేంచేసియున్న బలుసులమ్మ తల్లికి ఉగాది పర్వదినం సందర్భంగా సంప్రదాయం ప్రకారం చీర, సారె సమర్పణ చేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి గ్రంధి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సూరపు వెంకటేశ్వరరావు, కోశాధికారి ద్వారంపూడి దేవరాజ్ రెడ్డి, డైరెక్టర్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, ముత్యాల కృష్ణలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్ల ఆశీస్సులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి గోపాల కృష్ణ, పిచికల రామకృష్ణ, బొంగారాల ప్రసాద్ తదితరులు హాజరై అయ్యప్ప ఆలయం కమిటీ సభ్యులను సత్కరించారు.

కుంచనపల్లిలో క్రికెట్ టోర్నమెంట్


కుంచనపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన రమేష్ టీమ్

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కుంచనపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జై భీమ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం నిర్వహించారు. మొత్తం నాలుగు టీమ్‌లో టోర్నమెంట్‌లో పాల్గొనగా, రెండు టీమ్‌లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ మ్యాచ్‌లో రమేష్ టీమ్, నవీన్ టీమ్‌లు తలపడ్డాయి. ఈ పోటీలో రమేష్ టీమ్ విజయం సాధించగా, నవీన్ టీమ్ రన్నర్‌గా నిలిచిందని జైభీమ్ యువజన సేవా సంఘం సభ్యులు తెలిపారు. విజేతలకు అంబేడ్కర్ జయంతి రోజున బహుమతులు అందజేయనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ


పెంటపాడులో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెంటపాడు: నూతన సంవత్సరాది పురస్కరించుకొని పెంటపాడుకు చెందిన దాత బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు, చీరలు పంపిణీ చేశారు. బండారు కన్నయ్య, సీతారావమ్మల జ్ఞాపకార్థం 50 మంది పేదలకు మంగళవారం ఆయన నివాసం వద్ద ఈ సాయం చేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు పేదల గురించి తప్పక ఆలోచించాలన్నారు. కేవలం పేరు, ప్రతిష్ఠల కోసం కాక సమాజాభివృద్ధికి తోటి వ్యక్తికి సాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ లక్ష్మణరావు, జాగారపు రితేష్, జాగారపు వంశీ, నెరుసు వెంకటకృష్ణ, సురగాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టీయూపీఎఫ్ సర్వసభ్య సమావేశం


సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు

తణుకు: మండలంలోని మండపాక గ్రామంలోని ప్రవచన దేవుని సంఘంలో తణుకు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (టీయూపీఎఫ్) సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్షులు పీడీ ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా బిషప్ హారత్‌బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సమాశంలో కార్యదర్శి జాన్, కోశాధికారి సైమన్, పాస్టర్లు ఏసురత్నం, స్వర్జన్‌రాజు, ఎస్ఎస్ ప్రసాద్, జయబాబు, ఎస్.శామ్యూల్, వినయ్‌ప్రదీప్, స్టన్లీ, మణికుమార్, షాలోమురాజు, కాకర్ల పండన్న తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ పునర్నిర్మాణ పనుల ప్రారంభం

ఆకివీడు: బ్రాంచి రైల్వే లైన్‌లో పురాతన రైల్వే ట్రాక్‌ను తొలగించి, కొత్త ట్రాక్(పట్టా) పునర్నిర్మాణ పనుల్ని మంగళవారం ప్రారంభించారు. దీంతో స్థానిక సిద్దాపురం రైల్వే గేటును ఈ నెల 12వ తేదీ వరకూ మూసివేశారు. డబుల్ రైల్వే లైన్ నిర్మాణం తో విజయవాడ–నిడదవోలు మధ్య గూడ్సు రైల్వే రాకపోకల సంఖ్య భారీగా పెరగడంతో బ్రిటీష్ కాలం నాటి రైలు పట్టాల్ని తొలగించే పనులను ముమ్మరం చేశారు. విజయవాడ నుంచి భీమవరం వరకు పురాతన రైలు పట్టాలను తొలగించి, దాని స్థానంలో కొత్త పట్టాలను ఏర్పాటు చేస్తున్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు


తాడేపల్లిగూడెం(టీఓసీ) : బలుసులమ్మ అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం కొట్టు


తణుకు అర్బన్ : పుంతలో మునలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

తణుకు అర్బన్: తణుకు కుమ్మర్ల వీధిలో వేంచేసియున్న పుంతలో మునలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారికి మంత్రి కారుమూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహకుల ఆధ్వర్యంలో మంత్రి కారుమూరిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజానీకాన్నందరినీ పుంతలో మునలమ్మ తల్లి చల్లగా చూసి ఆయురారోగ్యాలు సమకూర్చాలని మంత్రి కారుమూరి ఆకాంక్షించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, బండి సతీష్, పుంతలో మునలమ్మ అమ్మవారి జాతర నిర్వాహకులు ఆకుల, మారోతి, దూడల కుటుంబసభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మను దర్శించుకున్న డిప్యూటీ సీఎం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ముత్యాలంబాపురం ముత్యాలమ్మ వారిని మంగళవారం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. ఆయన వెంట సీజీఎఫ్ కమిటి సభ్యుడు కర్రి భాస్కరరావు, కట్రెడ్డి రామకృష్ణ, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు చెన్నా జనార్ధనరావు, ముత్యాలమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ, కామిశెట్టి వినోద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడే శ్రీనివాస్, కొల్లాటి బాలాజీ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

బలుసులమ్మ తల్లి దయ అందరికి ఉండాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ తల్లి దయ అందరికి ఉండాలని, క్రోధి నామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన పలు ఆలయాలను సందర్శించారు. అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారిని దర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు వారి పండుగ ఉగాది అన్నారు. ఈ కార్యక్రమంలో గుండుబోగుల నాగు, బొద్దాని శ్రీనివాస్, కొట్టు అంజిబాబు, వట్టిప్రోలు రాము, వీరకుమార్, సత్తిబాబు, భాస్కర్, ముత్యాలమ్మ గుడి చైర్మన్ మాకా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.


తాడేపల్లిగూడెం రూరల్ : ముత్యాలంబాపురం ముత్యాలమ్మ వారిని దర్శించుకుంటున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ


తణుకు టౌన్: దువ్వలోని భక్తులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

దుర్గమ్మ దర్శించుకున్న మంత్రి కారుమూరి

తణుకు టౌన్: తెలుగు నూతన సంవత్సర వేడుకలను తణుకు మండలంలో సాంప్రదాయాలతో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మండలంలోని దువ్వ గ్రామంలో ముద్దాపురం రోడ్డులో ఉన్న దుర్గాంభిక అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో మంత్రి కారుమూరి స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రుద్ర ధనరాజు, సర్పంచ్ అద్దా బాబు, మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు కృష్ణంరాజు, ముద్దాపురం నాయకులు తుమ్మగంటి నాగ సత్యనారాయణ, ముళ్లపూడి బాబూరావు, దువ్వ, ముద్దాపురం గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం

అత్తిలి: ఉగాది పర్వదినం సందర్భంగా అత్తిలి గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని, మొక్కులను తీర్చుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా అత్తిలి శ్రీసోమాలమ్మ, దుర్గమ్మ తాళ్ల వద్ద భక్తులు పూజలు చేశారు.

వాకర్స్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక వాకర్స్ భవనంలో ఉగాది వేడుకలు అధ్యక్షులు దూలం నాగరాజు అధ్యక్షతన సాంప్రదాయ దుస్తుల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మల్లారెడ్డి సారధి, రాగిరెడ్డి ప్రసాద్, మాకా శ్రీనివాసరావు, బుచ్చిరెడ్డి, నూకరాజు, ఏఆర్‌కే సత్యనారాయణ, గ్రంధి సత్యనారాయణ, దూలం సత్యనారాయణ, ముత్యాల కృష్ణ, వెంకట్రావు, బాపనయ్య తదితరులు హాజరైయారు.


అత్తిలిలో పూజలందుకుంటున్న గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారు

వాసవి ఆలయంలో...

వాసవి ఆలయంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనగా జరిగాయి. ఇరగవరం సిద్ధాంతి ఘనాపాటి పిసపాటి ప్రసాద్‌చే పంచాంగ శ్రవణం గావించారు. అధ్యక్షుడు సున్న ఆనంద్, సెక్రటరీ సీహెచ్ గుప్తా, కోశాధికారి కె.రంగారావు, అధ్యక్షురాలు పొన్నగంటి స్వర్ణ, సెక్రటరీ కొనకళ్ళ రాణి, కోశాధికారి పొన్నగంటి సత్య తదితరులు హాజరైయారు. ఘనాపాటిని సత్కరించారు.

తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో...

తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది సంవత్సరం కవి సమ్మేళనం నిర్వహించారు. పల్లావర్జుల రామకృష్ణ సిద్ధాంతి పంచాంగ శ్రవణం గావించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ, సమాఖ్య అధ్యక్షుడు మంద బ్రహ్మాజీ, ప్రధాన కార్యదర్శి పైలు శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. విశ్రాంత అధ్యాపకులు కేవీ రామారావు, డాక్టర్ సుంకర గోపాల్, మండవల్లి చెన్నా నాగేంద్ర, మాడభూషి జ్యోతికుమారి, పసుపులేటి రామచంద్రరావు, వేమూరి శ్రీనివాసరావు, ఉదయభాను, చాంద్‌బీబీ, కోడూరు లక్ష్మి, కోపల్లె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఉగాది పురస్కారాలను, సత్కారాలను అందజేశారు.


బంగారుగూడెం గ్రామంలోని కట్లమ్మను దర్శించుకుంటున్న కొట్టు విశాల్

కట్లమ్మ వారిని దర్శించిన విశాల్

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని బంగారుగూడెం గ్రామంలో శ్రీకట్లమ్మ వారిని మంగళవారం వైఎస్సార్ సీపీ యువ నాయకుడు కొట్టు విశాల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట చుండ్రు శ్రీనుబాబు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి, కొండబోయిన ఏసు టోనీ, ముప్పిడి మురళీరెడ్డి, బుర్ల కట్లయ్య, బుర్ల సుబ్బలక్ష్మి, పచ్చిపులుసు రాజా, బుర్ల పెద్ద వెంకన్న, బుర్ల నర్సయ్య, మేడక్కల రాజన్న, పోలుపో బుజ్జియ్య, సీహెచ్.ప్రసాద్, శ్యామల, నాగమణి, కండెల్లి శ్రీను, సత్తిరెడ్డి, పడమట గాంధీ, పోలుపో పెద్దబ్బులు ఉన్నారు.

ఉద్యాన పంచాంగం ఆవిష్కరణ


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, చిత్రంలో వర్సిటీ వీసీ జానకీరామ్

తాడేపల్లిగూడెం: రాష్ట్ర ఉద్యాన రైతుల ప్రయోజనార్థం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రచురించిన ఉద్యాన పంచాంగాన్ని మంగళవారం విజయవాడలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను సమన్వయం చేసుకుంటూ ఈ సాగు సమాచారం ఉద్యాన రైతులకు చేరేలా చూడాలని, మరిన్ని మంచి ప్రచురణలు విశ్వవిద్యాలయం తీసుకురావాలని సీఎస్ ఆకాంక్షించారు. ఆయనతో పాటు ఆవిష్కరణ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, విస్తరణ సంచాలకులు ఇ.కరుణశ్రీ లు పాల్గొన్నారు.

యువతితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

ఆకివీడు: యువతితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.నాగబాబు మంగళవారం తెలిపారు. వివరాల ప్రకారం జగ్గయ్యపేటలో మహిళా కళాశాలలో చదువుతున్న యువతి సెలవుల నిమిత్తం తన అమ్మమ్మ గ్రామమైన గుమ్ములూరు వెళ్లేందుకు ఈ నెల 8వ తేదీన ఆకివీడు చేరుకుంది. రాత్రి 9.45 నిమిషాలకు గుమ్ములూరు వెళ్లేందుకు వాహనాల కోసం వేచి చూస్తున్న సమయంలో తన అమ్మమ్మ ఇంటి ప్రక్కన నివసించే రొయ్య వేణుగోపాల్ తన వాహనంపై తీసుకువెళతానని చెప్పి మోటారు సైకిల్ ఎక్కించుకుని మార్గమధ్యలో ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించేందుకు యత్నించాడు. దీంతో భయపడిన ఆమె మోటారుసైకిల్ నుంచి దూకేసి విషయం తన సోదరుడు, సోదరికి ఫోన్ చేసి తెలియజేసింది. అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వేణుగోపాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

కోడిపందేలపై దాడి

మండలంలోని సిద్ధాపురం గ్రామ శివారు కురుపాకలో కోడి పందేలు ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.4,500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి.నాగబాబు చెప్పారు.

అంబేడ్కర్ ఆశయాలతో పని చేయాలి

పెనుగొండ: ప్రభుత్వాలు అంబేడ్కర్ ఆశయాలతో పనిచేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ అన్నారు. మంగళవారం ఆచంట వేమవరం మాల మహానాడు కార్యాలయంలో పెనుమంట్ర మండల యువజన విభాగం అధ్యక్షులుగా గెడ్డం జాన్సన్, నెలమూరు గ్రామ గౌరవ అధ్యక్షుడిగా ఎడ్ల గంగరాజు, నెలమూరు గ్రామ అధ్యక్షుడిగా నేలపూడి సురేష్, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల జూబ్లీ రాజు, ప్రధాన కార్యదర్శిగా సాక ఏసు, కార్యదర్శిగా పాలపర్తి వెంకట నరసయ్య, సహాయ కార్యదర్శిగా వీసా కోటి లాజరులను నియమించి నియామక పత్రాలు అందజేశారు.

శ్మశాన వాటికను సర్వే చేసి అప్పగించాలి

తాడేపల్లిగూడెం రూరల్: మాధవరం గ్రామంలోని ఎరుకుల శ్మశాన వాటికను సర్వే చేసి అప్పగించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.క్రాంతి బాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మాధవరం ఎరుకుల పేటలో శ్మశాన వాటికను కేవీపీఎస్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు అధ్యక్షతన సభ జరిగింది. క్రాంతిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా నేటికీ ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధిలో వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాధవరం గ్రామంలో గత 50 ఏళ్లుగా ఎరుకుల సామాజికవర్గానికి చెందిన 40 కుటుంబాలు పైబడి జీవిస్తున్నాయని, కనీసం శ్మశాన వాటిక ఉన్నా ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందన లేదన్నారు. ఆర్డీవో పర్యటించి శ్మశాన వాటికను పరిశీలించి సర్వే చేసి ఎరుకలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తుల విజయ్‌కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు, నాయకులు కే.ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పి.జయమ్మ, గ్రామస్తులు వయ్యేరి, ఎరుకల సంఘం అధ్యక్షుడు చినమర్తి శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి బాబు

బీవీఆర్‌లో ఉగాది పురస్కారాలు


బీవీఆర్‌లో మంగళవాయిద్యాలతో ఉగాది ఉత్సవాలు ప్రారంభం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి కళాకారులచే నెలవారీ సంగీత, నృత్య, సాహితీ, సాంస్కృతిక సమాహారం నిర్వహించారు. బీవీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు అధ్యక్షత వహించారు. గజల్ శ్రీనివాస్, గట్టిం మాణిక్యాలరావు, పేరిచర్ల మురళీకృష్ణంరాజు తదితరులు హాజరైయారు. సీనియర్ న్యాయవాది గొల్లపూడి వెంకట ద్వారాకానాథ్, రచయిత వేమూరి శ్రీనివాస్‌కు, మహిళా కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ మాడభూషి జ్యోతి కుమారి, లయన్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ రత్నకుమారికి, ఎం.కృష్ణకుమారికి ఉగాది పురస్కారాలు అందజేశారు. ఆర్థిక సత్కారంతో పాటు పంచాంగ పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.